మహిళల ఆర్థిక ప్రగతికి కృషి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- తాళభద్రలో గడప గడపకూ మన ప్రభుత్వం


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. తాళభద్ర సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో గడప గడపకూ వెళ్లి ప్రతి కుటుంబానికీ చేకూరిన లబ్ధిని తెలియజేసి, కరపత్రాలు అందజేశారు.

సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతీ మహిళ సంతోషంగా ఉండేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పార్టీ నాయకులు ఉగ్రపల్లి తిరుపతిరావు, ఉగ్రపల్లి కృష్ణారావు, పుక్కళ్ల కూర్మారావు, గౌరీస్, కోదండరాం, అప్పారావు, మర్ల శంకరావు, ఢిల్లీరావు, మురళి, కోట్నీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


ఎంపీడీవో తిరుమలరావును అభినందిస్తున్న దృశ్యం

మందస: మండల ఎంపీడీవోగా వాయలపల్లి తిరుమలరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదివరకు ఎంపీడీవో కార్యాలయంలో ఏవో, ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేశారు. అయితే ఇటీవల కల్పించిన పదోన్నతల్లో ఆయనను పూర్తిస్థాయి ఎంపీడీవోగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు తదితరులు అభినందించారు.

రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్


రైతులకు విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ రాజశేఖరరెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని సర్పంచ్‌లు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఆశి సులోచనారెడ్డిలు అన్నారు. గురువారం తేలుకుంచి, లొద్దపుట్టి రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు రాయితీపై విత్తనాలు అందజేశారు. గతంలో రైతులు మండల కేంద్రాల వద్ద విత్తనాల కోసం రోజుల తరబడి నిలబడే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం గ్రామాల్లోనే అందుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేరుగు సూర్య నారాయణరెడ్డి, ఆశి తులసీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నైనా తేజారెడ్డి, కొంతాల కనకయ్య, కొంతాల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షర ఫౌండేషన్ ఆర్థిక సాయం


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: మండలంలోని పెద్దసాన గ్రామానికి చెందిన కసిబింధి లక్ష్మి అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యానికి సైతం అనేక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న టెక్కలికి చెందిన అక్షర ఫౌండేషన్ చైర్మన్ బొడ్డేపల్లి నేతాజీ గురువారం ఆమె వైద్యం కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటుగా త్రినాథ్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి'


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, రుణమాఫీ, వైఎస్సార్ చేయూత వంటి పథకాల గురించి అవగాహన కల్పించారు. మహిళా సంఘాల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 8, 11, 19 వార్డులకు చెందిన మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ శంకుస్థాపన


ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

నందిగాం: మండల కేంద్రమైన నందిగాంలో పాతపట్నం అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. గతంలో ఉన్న ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు సమష్టిగా నూతన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. గ్రామ పురోహితులు రేజేటి బోసుబాబు, మేడేపల్లి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

టెక్కలి: ఈనెల 11వ తేదీన టెక్కలి అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న భారత్ బచావో జిల్లా సదస్సును విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ పి.పరమేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటలకు జరగనున్న కార్యక్రమానికి అన్ని వర్గాలకు చెందిన మేధావులు హాజరవ్వాలని కోరారు.

సుందరంగా అంగన్‌వాడీ కేంద్రాలు


అంగన్‌వాడీ భవనాన్ని చిన్నారులతో కలిసి ప్రారంభిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని బొప్పాయిపురం పంచాయతీ పరిధి విక్రంపురం గ్రామంలో నాడు-నేడులో భాగంగా కొత్తగా రూపుదిద్దుకున్న అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాలకు మండల పరిషత్ నిధులతో మరమ్మతులు చేపట్టి, చిన్నారులకు అనుకూలంగా నిర్మాణం చేస్తున్నారని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ జి.రాజేష్, పంచాయతీ నాయకులు బి.నాగిరెడ్డి, ఎం.ఈశ్వర్‌రెడ్డి, ఎం.వెంకట్‌రెడ్డి, ఎం.ప్రకాశ్‌రెడ్డి, ఎం.రాజేశ్వర్‌రెడ్డి, ఎం.రమేష్‌రెడ్డి, అప్పలరెడ్డి, ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, బి.కామేష్, డి.రామారావు, కె.శాంతారావు, కె.రాజయ్య, ఆర్.రాజు, సిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన అభ్యర్థికే పోస్టు కేటాయించాలి'


మాట్లాడుతున్న ఏఐఏఈఎఫ్ నాయకులు

మందస: అన్ని అర్హతల గల గిరిజన అభ్యర్థికే అంగన్‌వాడీ పోస్టు కేటాయించాలని ఆల్ ఇండియా ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సవర జగన్నాయకులు, జిల్లా జేఏసీ అధ్యక్షుడు సవర రాంబాబు డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఐసీడీఎస్ మందస ప్రాజెక్టు పరిధిలో సోంపేట మండలంలోని మాకన్నపురం-1 సెంటర్ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు ఎస్టీ రిజర్వేషన్‌తో అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. అన్ని అర్హతలతో చల్లా జ్యోతి(ఎస్టీ) దరఖాస్తు చేసుకుందని, మే 24న ఇంటర్వ్యూ కూడా జరిగిందని తెలియజేశారు. అయితే అనంతరం ఎస్టీ అభ్యర్థినిగా జ్యోతిని నియమించకుండా ఆపేశారని పేర్కొన్నారు. ఇదే కేంద్రంలో హెల్పర్(ఆయా)గా పనిచేస్తున్న కె.స్వప్న నోటిఫికేషన్ గడువు, ఇంటర్వ్యూలు ముగిసిన తర్వాత శ్రీకాకుళంలోని పీడీ కార్యాలయంలో తనకు అర్హత ఉందని దరఖాస్తు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై పీడీతో సంప్రదించగా.. అర్హత కలిగిన ఆయా ఉందని, ఆమెకు కార్యకర్త పోస్టును ఇచ్చి, జ్యోతిని ఆయాగా నియమిస్తామని చెప్పడం జరిగిందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జ్యోతికి కేటాయించాల్సిన పోస్టును గిరిజనేతరులతో భర్తీ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు అన్యాయమన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన అభ్యర్థిని చల్లా జ్యోతికి న్యాయం చేయాలని కోరారు. ఆయనతో పాటు ఆదివాసీ వికాస పరిషత్ గౌరవ అధ్యక్షుడు ఎం.దండాసి, ఎం.చిత్రసేను ఉన్నారు.

కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేయండి


పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ రాధిక

కోటబొమ్మాళి : జాతీయ రహదారిపై మొక్కల సంరక్షణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు నోటీసు జారీ చేయాలని ఎస్పీ రాధిక టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు. గురువారం కోటబొమ్మాళి పోలీసుస్టేషన్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల నిర్వహణ పేరిట రోడ్డు మధ్యలో ట్రాఫిక్ నిరోధకాలను పెడుతూ వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని చెప్పారు. అనంతరం కేసులపై పోలీసు అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో సీఐ సూర్యచంద్రమౌళి, ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

'మద్దతు ధర ప్రకటించాలి'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జీడి రైతులు

కాశీబుగ్గ: జీడికి మద్దతు ధర ప్రకటించాలని ఉద్దానం రైతులు కోరారు. ఈ మేరకు పలాస మండలం మాకన్నపల్లి సచివాలయానికి సర్వే నిమిత్తం గురువారం విచ్చేసిన తహసీల్దార్ మధుసూదరావుకు వినతిపత్రం అందజేశారు. 80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేల మద్దతు ధర ప్రకటించాలని కోరారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో మాకన్నపల్లి సర్పంచ్ సైని దేశయ్య, నీలావతి సర్పంచ్ సొర్ర తిరుపతి, జీడి రైతు సంఘ నాయకులు బత్తిని ఓంకారం, కుత్తుం ధర్మారావు, తెప్పల అప్పలస్వామి, రాపాక చిన్నారావు, సాలిన వీరాస్వామి, సాలిన కోదండరావు, మల్లేన జీవనరావు, బోకర విశ్వనాథం, బత్తిని మాధవరావు, తెప్పల భీమారావు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని కాపాడాలి



మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

సోంపేట: సముద్రంలో జీవ వైవిధ్యాన్ని మత్స్యకారులు కాపాడాలని ట్రీ ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సోమేశ్వరరావు అన్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా ఇసకలపాలేం గ్రామంలోని మత్స్యకారులకు సముద్ర జీవ వైవిధ్యంపై గురువారం అవగాహన కల్పించారు. సముద్రంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలని కోరారు. సముద్రం పరిశుభ్రంగా ఉంచుకుంటే సముద్రంపై ఆధారపడి జీవించే వారికి జీవనాధారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు మత్స్యకారులు, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

128 మంది రైతులకు విత్తనాలు పంపిణీ

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని 128 మంది రైతులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు వీఏఏ ఎన్.మల్లేశ్వరరావు తెలిపారు. మున్సిపాలిటీలోని 12, 13 వార్డు సచివాలయం బెల్లుపడ వద్ద విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 1,061, 1,064 రకాలతో పాటు స్వర్ణ, అమర, ఇంద్ర, సాంబ మసూరి, శ్రీకాకుళం సన్నాలు విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు పిలక సంతోష్, నీలాపు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు


పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పండా శాశనాంలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి గ్రామానికి దూరంగా తరలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో మేలు


డ్రోన్‌తో సర్వే ప్రారంభిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర భూసర్వేతో మేలు జరుగుతుందని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధి ఉదయపురంలో రీసర్వే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీవో సీతారాం, టీపీఎస్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి


సర్వేయర్లతో సమావేశంలో తహసీల్దార్ శేఖర్

కవిటి: జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులతో పాటు సమగ్ర భూసర్వే తదితర రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలతో ముందుకు సాగుదామని తహసీల్దార్ పి.శేఖర్ అన్నారు. ఇటీవల మండలానికి తహసీల్దార్‌గా నియామకమైన తర్వాత స్థానిక కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్వో సంఘం డివిజన్ అధ్యక్షుడు వజ్జ బాలకృష్ణ ఆధ్వర్యంలో వీఆర్వోలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సమగ్ర భూసర్వేపై సచివాలయ సర్వేయర్లతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంతవరకు రఘునాథపురం, వింధ్యగిరి, చండిపురం, పుటియాదళ, వరక తదితర గ్రామాల్లో భూసర్వే పూర్తయ్యిందన్నారు. కొజ్జిరియా, భైరిపురంలో ప్రస్తుతం సర్వే నడుస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రాహి, సీనియర్ అసిస్టెంట్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


కారు ఢీకొనడంతో బోల్తా పడిన కారు

కాశీబుగ్గ: పలాస తహసీల్దార్ మధుసూదనరావుకు గురువారం త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. పలాస మండలం మాకన్నపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశానికి హాజరై, తిరుగు వెళ్తుండగా సున్నాదేవి రైల్వేస్టేషన్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్నటువంటి ఆటో, తహసీల్దార్ కారు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఆటో బోల్తాపడి పల్టీలు కొట్టింది. అయితే తహసీల్దార్ మధుసూదనతో పాటు ఆటో డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పాఠశాలల పునః ప్రారంభానికి ముందే కిట్లు


జగనన్న కిట్లు తరలిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు జగనన్న విద్యా కానుక కిట్లు అందిస్తామని ఎంఈవో కురమాన అప్పారావు తెలియజేశారు. గురువారం 70 ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో అడుగు పెట్టిన మరుసటి రోజే వారికి కిట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాగిజావ తాగేందుకు ప్రభుత్వం ఉచితంగా స్టీల్ గ్లాసులు అందజేయడం జరిగిందన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు


సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి తదితరులు

- వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి
- కంట్రగడలో గడప గడపకూ మన ప్రభుత్వం

టెక్కలి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని అయోధ్యపురం పంచాయతీ పరిధి కంట్రగడ, ఎస్ఆర్‌కేపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్ల పాలనలో అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వీటితో పాటు సంక్షేమ పథకాలకు అర్హత ఉండి సాంకేతిక కారణాలతో ఆ పథకాలు అందుకోలేకపోయిన వారి వివరాలను నమోదు చేశారు. అర్హత కలిగిన వారికి తక్షణమే సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, నాయకులు బగాది హరి, బి.డిల్లేశ్వరరావు, బి.రామకృష్ణ, బి.రామ్మూర్తి, ఎ.శ్రీను, జి.తేజ, సర్పంచ్‌లు జి.మోహన్ రెడ్డి, ఆర్.జయమోహన్, బి.రాకేష్, నాయకులు బి.ఉదయ్, అనంతయ్య, డి.పోలయ్య, డి.శ్రీను, బి.రాజేష్, బుసకల శ్రీను, ఆర్.అప్పలరెడ్డి, డి.కామన్న, ఎస్.ఉమాపతి, ఆర్.శ్రీరామ్మూర్తి, రామకృష్ణ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేర్చడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, అర్హత దాని ప్రామాణికమని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, తహసీల్దార్ చలమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, ఎస్.వెంకటేష్, మూనకేతనరెడ్డి, టెక్కలి ఎంపీపీ అట్ల సరోజనమ్మ, తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనాలకు వేలంపాట నేడు

కంచిలి: స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో సీజ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలకు శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్ఐ ఎస్.బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆసక్తి ఉన్నవారు వారి ఆధార్‌కార్డుతో వచ్చి, డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా సూచించారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం


వజ్రపుకొత్తూరు: అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం


టెక్కలి: వార్షిక కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వజ్రపుకొత్తూరు: టెక్కలి డివిజన్‌లోనే అతి పెద్ద అయ్యప్ప స్వామి ఆలయం 13వ వార్షికోత్సవం గురువారం పూండిలో వైభవంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 4 గంటల నుంచి సుప్రభాత సేవ, నిర్విఘ్న గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య స్వామి, లలితా, అభయాంజనేయ, నాగరాజ దేవతలకు ప్రత్యేక ఆరాధన, అర్చన పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామి దివ్య దర్శనం చేసుకున్న భక్తులు ఉత్సవ విగ్రహానికి పంచామృత, 121 నారికేళ, జలాభిషేకములు చేపట్టారు. సహస్ర నామార్చన, విశేష హోమాలను ఆలయ గురుస్వామి రాళ్లపేట కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

టెక్కలి: పట్టణంలోని శ్యామసుందరస్వామి ఆలయం వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈవో వి.వి.ఎస్.నారాయణ పర్యవేక్షణలో స్వామివారికి కల్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

పరామర్శ


మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ అభిమానులు అనారోగ్యం, వృద్ధాప్యం తదితర కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయా కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మిగతా పార్టీ నేతలు గురువారం పరామర్శించారు. కంచిలి పంచాయతీ పరిధి బతకల నాగమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుమారుడు బతకల బిజును, బెల్లుపడ పంచాయతీ మాజీ సర్పంచ్ అయిధం హరికృష్ణ తల్లి పోలమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శలో పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, బెల్లుపడ సర్పంచ్ అయిధం జయరాం, మఠం సరియాపల్లి ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, వార్డు మెంబర్ రాపాక జోగారావు, శ్యామ్, పార్టీ సచివాలయ కన్వీనర్ ఎస్.జోగేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

